గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎస్. రవి కుమార్

సి.ఎమ్.ఏ. నెం.313/2016

**తీర్పు:**

ఈ జాప్యమును మన్నించుట కొరకు పిటిషనుతో పాటుగా ప్రస్తుత అప్పీలు దాఖలుచేయబడినది.అప్పీలులో లేవనెత్తబడిన ముఖ్య అభ్యంతరము ఇంతకు ముందే ప్రస్తావి౦చబడిన౦దున, ఇరు కక్షిదారుల అభ్యర్ధనపై, జాప్యతను క్షమించుచూ, అప్పీలు స్వీకరించబడినది.

కార్మికుల నష్ట పరిహారము కొరకు కమిషనరు మరియు కార్మికుల కొరకు అసిస్టెంట్ కమిషనర్, రంగారెడ్డి కోర్టు యొక్క డబ్ల్యు.సి.నెం.5/2008 (పాత డబ్ల్యు.సి.నెం.11/2007) లో తేది.25-01-2011 ఉత్తర్వును ప్రశ్నించు, అప్పీలు దాఖలు చేయబడినది.

**2.** 2. మృతుడు, మహేశ్, క్లీనరుగా నెం.ఏపి. 29యు 3148 గల డి.సి.ఎమ్ లారీలో 30-03-2 007న ప్రయాణం చేయుచుండగా, ఉదయం సుమారు 11.00 గంటలకు, వాహనం ప్రమాదానికి గురైనది, దాని వలన, మృతుడు తలకు మరియు మొత్తం శరీరం పై చాలా తీవ్రమైన గాయములైనవి మరియు వెంటనే అతను మృతి చెందేనని వాదించుచు ప్రస్తుత ప్రతివాదులు నెం.2 మరియు 3లు, కార్మికుల నష్టపరిహారము కొరకు కమిషనరు ముందు దరఖాస్తు దాఖలు చేసెను. మృతుడు నెలకు రూ.3000/-లు వేతనం పొందుచున్నాడనియు మరియు ఆయన ఉద్యోగ నిర్వహణలో ఉండగా మృతి చెందేననియు మరియు, పరిహారముగా వారు ఐదు లక్షల రూపాయలకు అర్హులనియు, క్లెయిముదారులు వాదించెను.ప్రస్తుత యజమానియైన మొదటి ప్రతివాది ప్రమాణ పత్రములోని వాంగ్మూలములను వివాద పర్చెను మరియు ప్రతివాదులు నెం.2 మరియు 3లు యొక్క క్లెయిమును మరియు తన బాధ్యతని తిరస్కరిస్తూ భీమా సంస్థ కూడా ప్రమాణ పత్రమును వేసెను.ఈ వివాదాంశములుపై క్రింది అధికారులు దర్యాప్తు నిర్వహించెను, ఆ సందర్భములో ఇద్దరు సాక్షులను విచారించారు మరియు క్లెయిము దారులు పక్షమున 11 సాక్ష్య పత్రములు గుర్తింపబడగా, యజామని మరియు భీమా సంస్థ తరపున, భీమా పాలసీని ప్రవేశ పెట్టుట తప్ప, ఏ సాక్షులను విచారించ లేదు. మౌఖిక మరియు దస్తావేజు పూర్వక సాక్ష్యముల మొత్తమును పరిగణించిన తదుపరి, క్రింది స్థాయి అధికారులు రూ.3,55,380/-, 12% సంవత్సర వడ్డీతోపాటు పరిహారముగా ఇచ్చెను.

ప్రస్తుత, క్రింది అధికారుల ఉత్తర్వుల వలన వ్యధితులై భీమా సంస్థ ప్రస్తుత అప్పీలు దాఖలు చేసెను.

**3.** వాదనలు విన్నారు.

**4.** కార్మికుల పరిహారము నిబంధనలకు విరుద్ధముగా క్రింది స్థాయి అధికారులు వడ్డీని అనుమతించెననియు పాలసీ కూడా ఏ విధమైన వడ్డీ చెల్లింపును ఉద్దేశించుట లేదనియు, అందువలన క్రింది స్థాయి అధికారులు వడ్డీ ఇచ్చుటకు సంబంధించిన ఉత్తర్వు చట్టబద్ధమైనది కాదని వాదించెను.భీమా సంస్థ యొక్క ప్రతివాదన వాహనము యొక్క డ్రైవరు చెల్లదగిన లైసెన్సు కలిగి ఉండలేదనియు మరియు భీమా సంస్థ ఏవిధమైన పరిహారమును ఇచ్చుటకు బాధ్యులు కాదనియు, మరియు ఈ అభ్యంతరమును పరిగణించకుండా కింది స్థాయి అధికారులు పరిహారమును ఇచ్చెననియు, అందువలన దానిని రద్దు చేయవల్సినదనియు, కొనసాగింపుగా ప్రతివాదన చేయబడినది.

5. ప్రస్తుతం, నా పరిశీలనలకు వెలువడు అంశము;

*కార్మికుల పరిహారము, కమిషనరు మరియు కార్మికుల సహాయ కమిషనరు, రంగారెడ్డి, యొక్క ఉత్తర్వు చట్టబద్ధమైనదేనా, సరియైనదా మరియు సమంజసమైనదా?*

–

పాయింట్:

**6. 30-03-2007** జరిగిన ప్రమాదమునకు సంబంధించి, ఎట్టి వివాదము లేదు. నెం.ఎపి.**29**యు **3148** కల్గిన డి.సి.ఎమ్ లారీలో మృతుడు క్లీనర్ అని మరియు ప్రమాదం జరిగిన రోజున అతను ఉద్యోగం చేస్తున్నట్లు స్పష్టముగా తెలియుచున్నది.యజమాని మరియు భీమా సంస్థ ఇద్దరూ మృతుని మధ్య మరియు మొదటి ప్రతివాది మధ్య ఉద్యోగి మరియు యజమాని సంబంధము లేదని వివాదం చేసినప్పటికే, వారిద్దరూ, ప్రమాణ పత్రములో వారి వాదనను బలం చెకూర్చునట్లుగా వారు ఎటువంటి సాక్ష్యమును ప్రవేశ పెట్టలేదు.

**7.** మరొక పక్క, క్లెయిమెంట్లులో ఒకరైన ఏ.డబ్ల్యు.**1** పిటిషన్ లోని వాద పత్రములో పునరుద్ఘాటించినట్లు గాను, మరియు మొదటి ప్రతివాది క్రింద మృతుడు పని చేయుచున్నట్లు గాను మరియు ప్రమాదం జరిగిన రోజున, ఉద్యోగంలో ఉన్నట్లు గాను మరియు మృతుడు ఉద్యోగ నిర్వహణ సందర్భములోనే మృతి చెందినట్లు గాను నొక్కి చెప్పెను.

మృతుడు మరియు ప్రస్తుత మొదటి ప్రతివాది మధ్య, ఉద్యోగి మరియు యజమాని సంబంధం గురించి ఎ. డబ్ల్యు-1 యొక్క సాక్ష్యము ఖండించబడనిదిగా ఉండిపోయినది. క్రింది స్థాయి అధికారులు అటువంటి సాక్ష్యమును స్వీకరించుచూ, నెం. ఎపి. 29యు 3148 గల వాహనం మీద, మృతుడు క్లీనరు గాను, మరియు మృతుడు తన ఉద్యోగ నిర్వహణలో మృతి చెందేననియు మరియు యజమాని మరియు భీమా సంస్థ ఇద్దరూ కూడా పరిహారమును చెల్లించుటకు భాధ్యు..క్రింది స్థాయి అధికారుల నివేదికలో నాకు ఎటువంటి పొరపాటు కనుపించుట లేదు. డ్రైవరుకు లైసెన్సు లేదని భీమా సంస్థ ప్రతివాదన చేసినప్పటికి ఆ వాదన కూడా ఎటువంటి ఆధారము లేని వాదన.

8. వడ్డీ చెల్లించుటకు, కార్మిక పరిహారము చట్టములో ఎటువంటి నిబంధన లేనప్పటికి, క్రింది స్థాయి అధికారులు వడ్డీ ఆమోదించినరని, భీమా సంస్థ యొక్క తదుపరి అభ్యంతరము.కానీ, క్రింది స్థాయి అధికారుల ఉత్తర్వును పరిశీలించిన దానిని బట్టి, వారు సుప్రీం కోర్టు యొక్క తీర్పుపై ఆధారపడి వడ్డీ ఇచ్చినది.క్రింది స్థాయి అధికారులు తమ ఉత్తర్వులో సూచించిన మరియు సుప్రీం కోర్టు తీర్పులోని సిద్ధాంతమును ఇరు పక్షములు వివాద పర్చలేదు. అందువలన, వడ్డీకి సంబంధించి భీమా సంస్థ యొక్క అభ్యంతరము సమర్ధనీయముకాదు.

9. రికార్డులో ఉన్న సాక్ష్యముల పరిశీలించిన మీదట, క్రింది స్థాయి అధికారులు పరిహారము మరియు వడ్డీ అనుమతించుటలో ఏ పొరపాటు చేయలేదని మరియు భీమా సంస్థ లేవనెత్తిన అభ్యంతరములు నిలువ జాలవనియు నా అభిప్రాయము, మరియు అప్పీలులో విశిష్టతలు లేవు, అందువలన దానిని కొట్టి వేయబడుటకు అర్హమైనది.

10. ఆ ప్రకారంగా, సి.ఎమ్.ఏ. (ఎస్.ఆర్) నెం.13157/2011 రద్దు చేయబడినది.

ఖర్చులు లేవు.అప్పీలులో ఏవైనా ఇతర పిటిషన్లు ఉంటే అవి ముగించబడినవి.

------------------

ఎస్.రవికుమార్, న్యాయమూర్తి.

తేదీః 04-04-2016